వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
VOICE OF PRAJALU
తెలుగు దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 9
ఆదివారం, జనవరి 22, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఇంటింటికీ డిజిటల్ సేవలు

హైదరాబాద్: రాష్ట్రంలో ఇంటింటికీ అత్యంత వేగవంతమైన డిజిటల్ సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. టీ ఫైబర్ ఆధ్వర్యంలో అన్ని పల్లెల్లోనూ ప్రతి ఇంటికి స్వల్ప ఖర్చుతో ఇంటర్నెట్ కనెక్షన్లు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఇప్పటికే 26 జిల్లాల్లోని సుమారు 9,000 గ్రామాలకు ఆప్టికల్ ఫైబర్ కేబుల్ రింగ్ కనెక్టివిటీని ఏర్పాటు చేయగా.. ఈ పరిధిలో ఇప్పటివరకు లేని రంగారెడ్డి, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలను కూడా చేర్చారు. ఈ కనెక్టివిటీ వల్ల వైరు తెగి ఎక్కడైనా అంతరాయం కలిగినా ఆ గ్రామంలో సేవలు నిలిచిపోవు. అన్ని గ్రామపంచాయతీలను ఇదే విధానంలో అనుసంధానం చేస్తారు. ఈ మూడు జిల్లాల్లో రింగ్ కనెక్టివిటీ కోసం కేంద్ర ప్రభుత్వానికి పలు సందర్భాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు వినతి పత్రాలు అందజేశారు. తాజాగా భారత్ నెట్ సవరణ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో రింగ్ కనెక్టివిటీకి కేంద్రం రూ.432 కోట్లు మంజూరు చేసింది. వీటితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆప్టికల్ ఫైబర్ కేబుళ్లను పదేళ్ల పాటు మెయింటెనెన్స్ చేసేందుకు మరో రూ.2,697 కోట్లను, పరిపాలన వ్యయం నిధులు కలిపి డిజిటల్ సేవల కోసం రాష్ట్రానికి రూ.3,185 కోట్లు కేంద్రం మంజూరుచేసింది.

# ఆ 'నాటకాల రాయుడు' రోజుకో వేషం వేశాడు

- తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ దోషులను కఠినంగా శిక్షిస్తామన్న సీఎం
- అక్రమాల నుంచి తప్పించుకోడానికే హెరిటేజ్ పై వైసీపీ నిందలు
- అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వైసీపీ బూతుల పార్టీనేనని విమర్శ
- రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యతలో ప్రజలు కలిసిరావాలని పిలుపు
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయిమయం చేసిందని ఆరోపణ



గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జరిగిన నెయ్యి కల్తీ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ మహా పాపానికి పాల్పడిన నిందితులను నడిరోడ్డుపై నిలబెట్టి శిక్షిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. వారి కల్తీ అక్రమాల నుంచి తప్పించుకోవడానికే ఇప్పుడు హెరిటేజ్ సంస్థపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2024కు ముందు తిరుమల దర్శనానికి వెళ్లిన ప్రతి భక్తుడికి లడ్డూ ప్రసాదం నాణ్యత తగ్గిపోయిన విషయం అనుభవంలోకి వచ్చిందన్నారు. శ్రీవారి ప్రసాదం పవిత్రతను దెబ్బతీసే అధికారం ఎవ్వరికీ లేదని, కానీ గత పాలకులు దాన్ని అపవిత్రం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో



## ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యం 30 బిలియన్ డాలర్లు

- వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేసుకుందాం
- భారత ప్రధాని మోదీ, బ్రెజిల్ అధ్యక్షుడు
- లూలా డా సిల్వా నిర్ణయం
- అరుదైన ఖనిజాల్లో సహకారానికి ఒప్పందంపై సంతకాలు
- అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమన్న ప్రధాని మోదీ

2లో



# ఉన్నది మెరిట్ కోటానే

- పనిచేసే వారికే కాంగ్రెస్‌లో తగిన ప్రాధాన్యం
- దేశం ఆత్మనే కాంగ్రెస్.. పార్టీని, దేశాన్ని ఎవ్వరూ విడదీయలేరు
- ప్రజల మనసు గెలవడంతోనే ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్ల శాతం పెరుగుతోంది
- డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వికారాబాద్: కాంగ్రెస్‌లో ఏ కోటా ఉండదు.. కేవలం మెరిట్ కోటా మాత్రమే ఉంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బాగా పనిచేసే వారికి పార్టీలో తగిన ప్రాధాన్యం దక్కుతుందని చెప్పారు. వికారాబాద్‌లోని అనంతగిరి హరిత రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని శనివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డీసీసీ అధ్యక్షులుగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. దేశం ఆత్మనే కాంగ్రెస్.. కాంగ్రెస్ పార్టీని దేశాన్ని ఎవ్వరూ విడదీయలేరు అని చెప్పారు. దేశ స్వాతంత్ర్యానికి 140 ఏళ్ల

మిగతా 2లో

## యువమోర్చా నేతలపై థర్డ్ డిగ్రీ అత్యంత దుర్మార్గం!

- తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు
- బీజేవైఎం నేతల అరెస్ట్‌పై బీజేపీ తీవ్ర ఆగ్రహం
- పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే దాడులన్న బీజేపీ
- దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



2లో

## కాంగ్రెస్ కార్యకర్తల నిరసన దిగ్భ్రాంతి కలిగించింది

- ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ ఆందోళనపై మంత్రి లోకేశ్ ఆగ్రహం
- దేశ ప్రతిష్ఠ దెబ్బతీసేలా వ్యవహరించారని తీవ్ర విమర్శ
- ప్రతిష్టాత్మక వేదికలను రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్న లోకేశ్
- ఆవిష్కరణలపై దృష్టిపెట్టి దేశాన్ని నిర్మించుకోవాలని పిలుపు



2లో

## పని అయిపోయిందా.. ఇది మరో కుట్రా.?

- వాసుదేవరెడ్డి అరెస్టుపై బొత్స సత్యనారాయణ వ్యాఖ్య
- ఇన్నాళ్లూ వాసుదేవరెడ్డిని పావులా వాడుకున్న చంద్రబాబు ప్రభుత్వం
- అధికారులు, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకుల అరెస్టులతో కక్షసాధించారు
- చంద్రబాబుపై మద్యం కేసు మూసివేతకీ సహకరించిన వాసుదేవరెడ్డి
- ఇప్పుడు అకస్మాత్తుగా అరెస్టు చేయడం సందేహాస్పదం



2లో



2లో

## పరీక్షలు ఉన్నాయని ఆందోళన వద్దు

- ఇంటర్ విద్యార్థులకు కవిత సూచన
- ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలని సూచన
- పరీక్షలు బాగా రాయలేననే ఆందోళన వద్దన్న కవిత
- పరీక్షలు అనేవి పూర్తి జీవితంలో చిన్న అంశమని వ్యాఖ్య

# కోర్టు తీర్పుపై ట్రంప్ 'యుద్ధం'..

- విదేశీ శక్తుల ప్రభావం ఉందంటూ సంచలన ఆరోపణలు!
- సుప్రీంకోర్టు తీర్పు తీవ్ర నిరాశ కలిగించిందన్న ట్రంప్
- న్యాయమూర్తులపై విదేశీ శక్తుల ఒత్తిడి ఉందేమోనని అనుమానం
- కొత్తగా 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధింపు
- అవసరమైతే వాణిజ్య దిగ్బంధం విధిస్తానని హెచ్చరిక



తన పన్నుల విధింపు అధికారాన్ని కట్టడి చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. శ్వేతసౌధంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన న్యాయవ్యవస్థపై ధ్వజమెత్తారు. ఈ తీర్పు దేశానికి తీరని అవమానమని, కొందరు న్యాయమూర్తులకు దేశం కోసం సరైన నిర్ణయం తీసుకునే ధైర్యం లేదని విమర్శించారు. అంతటితో ఆగకుండా, ఈ తీర్పు వెనుక 'విదేశీ ప్రయోజనాలు' ఉన్నాయని,



2లో

## తిరుమలలో పోటెత్తిన భక్తులు..

- సర్వదర్శనానికి 20 గంటలు
- తిరుమలలో భారీగా పెరిగిన భక్తుల రద్దీ
- వైకుంఠం కాంప్లెక్స్ దాటి శిలాతోరణం వరకు క్యూలైన్లు
- శుక్రవారం శ్రీవారిని దర్శించుకున్న 68,156 మంది భక్తులు
- వేసవి రద్దీకి ముందస్తు ఏర్పాట్లపై టీటీడీ సమీక్ష

# దుండిగల్ సర్కిల్ బీజేపీ ఆధ్వర్యంలో గండిమైసమ్మ డబల్ బెడ్రూమ్ వాసులతో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సమావేశం



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 21(వాయిస్ టుడే) : దుండిగల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం గండిమైసమ్మ వద్దగల డబల్ బెడ్రూమ్‌ల నందు కలెక్టర్ కార్యాలయం నుండి ఎంక్వయిరీ అని చెప్పి కొంతమంది వచ్చి మీ పేరు మీద వేరే దగ్గర ప్లాట్ ఉంది, కరెంటు మీటర్ ఉంది, కార్ ఉంది అని మీకు వచ్చిన ఇల్లు రద్దు అవుతాయని నోటీసు ఇచ్చిపోతున్నారు అని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నరని ఎంపీ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. కొంతమంది మహిళలు ఎంపీ కాళ్ళ మీద పడి బోరున విలపించడం జరిగింది మాకు ఎన్నో రోజుల నుండి సొంతింటి కల నెరవేరిందని సంతోషించే లోపు మాకు ఈ ఇల్లు తప్ప ఎలాంటి ఆస్తులు లేవు ఎక్కడో మోసి పక్కన ఒక 20 గజాల స్థలం ఉంటే ఒక డబ్బా వేసి మీటర్ బిగించుకుంటే మీ పేరు మీద కరెంట్ మీటర్ ఉంది మీ ఇల్లు ఖాళీ చేయాలి మీ ఇల్లు మీకు చెల్లదు అని చెప్పి నోటీసిస్తున్నారు మాకు ఇది తప్ప వేరే దిక్కు లేదు నా కూతురు పెళ్లి చేయాలి మా బతుకు ఆగం అయిపోతది అని చెప్పి బోరున వినిపించిన ఒక మహిళ , టాక్సీ నడుపుకొని జీవనారం ఆధారంగా బ్రతుకుదామని లక్ష రూపాయలు అప్పు తీసుకొని ఒక కారు తీసుకొని క్యాబ్లో నడిపించుకుంటున్నాను నీకు కారుంది నీకు ఇల్లు క్యాన్సిల్ అవుతుందని చెప్పి బెదిరిస్తున్నారు, ఇంకొక మహిళ ఇల్లు అప్లై చేసుకున్నప్పుడు నా పరిస్థితి దీనంగా ఉంది కొంతమంది తల 5000 10000 జమ చేసి నాకు ఒక అంద గజాల ప్లాటు నా పేరు మీద చేయడం జరిగింది ఆ తర్వాత నాకు ఇల్లు వచ్చింది కానీ ఉండడానికి ఇల్లు లేదు అయినా నీ పేరు మీద ప్లాట్ ఉన్నదని చెప్పి నోటీసు మీ ఇల్లు రద్దు చేస్తున్నామని ఇవ్వడం జరిగింది. నాకు చావు తప్ప వేరే గత్యంతరం లేదు అని ఉరేసుకోవడానికి వెళ్లడంతో కొంతమంది తనను కాపాడడం జరిగింది అని వాపోయారు దీనిపైన ఎంపీ ఈటల రాజేందర్ కలెక్టర్ వెంటనే ఫోన్ చేసి మాట్లాడడం జరిగింది . మీ నుండి కొంతమంది పైకి మీ పైనే ఫిర్యాదు చేస్తున్నారు అలాంటివారి నుండి జాగ్రత్తగా ఉండండి ఏమి కాదు ధైర్యంగా ఉండండి నేనున్నానని భరోసా ఇవ్వడం జరిగింది మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న నాటకంలో ఉంది ఇండ్లు కేటాయించి మూడు సంవత్సరాలు గడిచింది మూడు సంవత్సరాల నుండి ఇంటి పన్నులు కడుతున్నారు కరెంట్ బిల్లులు కడుతున్నారు స్థానికంగా అధికార పార్టీకి బలం లేనందుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వారిని తనపై తిప్పుకోవాలని ఆలోచనతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఎందుకు కేటాయించేటప్పుడు అధికారులకు తెలవదా ఏ ఎంక్వయిరీ లేకుండానే ఇల్లు ఇవ్వడం జరిగిందా నిజంగా అధికారులు ఇలాంటివి చేయరని అనుకుంటున్నాము. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న నాటకం అని దీన్ని తప్పు పట్టారు. గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ గాని ప్రస్తుతానికి ఉన్న కాంగ్రెస్ పార్టీ గాని అక్కడ ఇల్లు వచ్చిందని సంతోషపడాల్నా ఎస్ వసతులు సరిగ్గా లేక నానా అవస్థలు పడుతున్న మంచినీరు లేదు డ్రైనేజీ వ్యవస్థ లేదు స్ట్రీట్ లైటింగ్ లేదు షాపు కేటాయింపు లేవు కానీ నోటీసులు ఇస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం అన్యాయమని ఇది మీకు తగదని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ సర్కిల్ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి తురాయి భాను గౌడ్, విష్ణు, సాయి కృష్ణ కాలనీవాసులు సురేష్ అనేకమంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఆలయల నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ 21 ఫిబ్రవరి (వాయిస్ టుడే )షేక్ పేట్ డివిజన్ లోని శ్రీ సాయి బాబా ఆలయ ప్రాంగణంలో గంగ పుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి మరియు శ్రీకృష్ణుని గుడి నిర్మాణాలకు ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ భూమి పూజ చేశారు..బిఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మాట్లాడుతూ..ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి ఆలయాలు కేంద్ర బిందువులుగా నిలుస్తాయి అని అన్నారు..భక్తి, సంప్రదాయం, సంస్కృతి కలిసిన ఈ నూతన ఆలయ నిర్మాణం ద్వారా ప్రాంతంలో శాంతి, సద్భావన మరింత పెరుగుతాయి..బిగంగ పుత్ర సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పవిత్ర కార్యం విజయవంతంగా పూర్తవ్వాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ.. నాగరాజు ..భూతం సత్యనారాయణ. ..గణేష్ .సత్య నారాయణ ..రఘు ..బాబు రావు..లడ్డు..సంజోళ్ల అనిత ..ప్రీతి ..జ్యోతి ఇతరులు పాల్గున్నారు.


## లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో అగ్నిప్రమాదాలు, ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే): రైలు ప్రయాణికుల భద్రతతో పాటు అగ్ని ప్రమాదాలను నిరోధించడంలో భాగంగా లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో ఆర్.పీ.ఎఫ్, వాణిజ్య, ఆపరేటింగ్ విభాగాల సమన్వయంతో శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవ్ సమయంలో, ప్రయాణికుల లగేజీని, ట్రైన్లు మరియు స్టేషన్‌లపై సక్రమంగా తనిఖీ చేయాలని సూచించారు, ద్రావణ పదార్థాలు , నిషేధిత అంశాలను తీసుకెళ్లకుండా నిరోధించడానికి, అదేవిధంగా వివిధ ప్రాంతాల్లో అమరిక చేసిన అగ్నిమాపక యంత్రాల చెలామణి, వాడుకతనం, సర్వీస్ యోగ్యతలను కూడా పరిక్షించారు. ఇవి ఆపరేషనల్ సిద్ధతను నిర్ధారించేందుకు ప్రయాణికులు, హాకర్స్, బెడ్ రోల్ సిబ్బంది, పార్సెల్ సిబ్బంది మధ్య అవగాహన ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో వారు ద్రావణ పదార్థాలు తీసుకెళ్లకూడదని, ట్రైన్లలో లేదా రైల్వే పరిసరాల్లో సిగరెట్లు లేదా బీడీలు పొగమంచు చేయకూడదని విద్యావంతంగా తెలియజేశారు. ఉల్లంఘనల యొక్క చట్టపరమైన ఫలితాలను కూడా స్పష్టం చేశారు, తద్వారా భద్రతా అవగాహన పెంచి రైల్వే భద్రతా నియమాలను పాటించడంలో ప్రయాణికులపై దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎం.రవి బాబు సబ్-ఇన్స్‌పెక్టర్ ఎం.ధరా సింగ్, ఎస్.వీ . బాషా, ఆర్పిఎఫ్ ఏఎస్ఐ ఆనందం, బి.డి.డి.ఎస్ సిబ్బంది సక్రియంగా పాల్గొని పర్యవేక్షించారు.

## సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పటాంచెరు సర్కిల్ సహకారంతో మెల్లచెరువు వద్ద సరస్సు శుభ్రత కార్యక్రమం

### నిర్వహించిన టెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ (TeNA)



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పటాంచెరు సర్కిల్ సహకారంతో తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ (ʋవచీూ) ఆధ్వర్యంలో మెల్లచెరువు వద్ద సరస్సు శుభ్రత కార్యక్రమం నిర్వహించబడింది. 10 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు గల సుమారు 50 మంది కాలనీ వాసులతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరమైన అభివృద్ధి పట్ల మన సమాజం ఉన్న నిబద్ధత స్పష్టమవుతోంది. ఈ కార్యక్రమంలో దీ=ూ నాయకులు వడ్డే నర్సింహులు, దీజీూ నాయకులు రాజేందర్ రెడ్డి, ʋవచీూ అధ్యక్షులు రమణ ఈశ్వర, కార్యవర్గ సభ్యులు దీప్తి రెడ్డి , రవి కిరణ్,రామ్ కుమార్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని నివాసితులకు ʋవచీూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ శుభ్రత కార్యక్రమం విజయవంతంగా సహకారం అందించిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పటాన్ చెరు సర్కిల్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తోంది. శుభ్రత కార్యక్రమం సందర్భంగా సరస్సులో కాలుష్యం తీవ్రంగా పెరుగుతున్నట్లు గమనించబడింది. ముఖ్యంగా కాలువ నీరు సరస్సులోకి చేరడం మరియు ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం ఆందోళనకర విషయం. ఈ పరిస్థితి అత్యవసర చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. మెల్లచెరువును మరింతగా క్షీణించకుండా కాపాడేందుకు సంబంధిత అధికారులు తక్షణ మరియు స్థిరమైన చర్యలు చేపట్టాలని ʋవచీూ విజ్ఞప్తి చేస్తోంది. సమయానికి చర్యలు తీసుకోకపోతే, ఈ సరస్సు తిరిగి పునరుద్ధరించలేని స్థితికి చేరుకునే ప్రమాదం ఉంది. నిర్లక్ష్యం కొనసాగితే, మెల్లచెరువు భవిష్యత్తులో తెల్లాపూర్ చరిత్రలో మాత్రమే మిగిలిపోవచ్చు. మన సహజ వనరులను సంరక్షించేందుకు మరియు పునరుద్ధరించేందుకు ʋవచీూ ఎల్లప్పుడూ అధికారులతో మరియు నివాసితులతో కలిసి పనిచేయడానికి కట్టుబడి ఉంది తెలిపారు.



## జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాణికేశ్వర్ నగర్ బస్థి పర్యటన

సికింద్రాబాద్ (వాయిస్ టుడే ):మాణికేశ్వర్ నగర్ బస్థి లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మాణి కేశ్వర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గండికోట కుమార్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. శనివారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాణికేశ్వరి నగర్ బస్తీలో పర్యటించారు. అనంతరం స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ, దోమలు ఎక్కువ అవ్వడం వల్ల బస్తీ వాసులు మలేరియా బారిన పడే అవకాశం ఉందని, దోమలను అరికట్టేందుకు నియంత్రణ చర్యలతో పాటు డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని స్థానికులు కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాణికేశ్వరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బస్తివాసులు పాల్గొన్నారు.



## జగద్గిరిగుట్ట డివిజన్ రింగ్ బస్తిలో పంచముఖ హనుమాన్ విగ్ర ప్రతిష్టాపన

### పాల్గొన్న తాజా మాజీ కార్పొరేటర్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి21(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రింగ్ బస్తి. అభయాంజనేయ స్వామి ఆలయంలో పంచముఖ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి స్థానిక మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొలుకుల జగన్ మాట్లాడుతూ విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్. పాపిరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు పాపయ్య గౌడ్. సింగిరెడ్డి మల్లారెడ్డి. వెంకటేష్. యాదగిరి. శ్రావణ్. సుభాష్ గౌడ్. శ్రీనివాస్. రాఘవేందర్. సునీల్ రెడ్డి. రాజు. భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్కే లేఅవుట్ సాయిబాబా దేవాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేనంద్ ప్రత్యేక పూజలు

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి21(వాయిస్ టుడే): 125 – గాజుల రామారం డివిజన్ ఆర్కే లేఔట్ సాయిబాబా దేవాలయంలో దేవాలయ 3వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై సద్గురు సాయినాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....సద్గురు సాయినాధుడి దివ్యాశీష్షులు భక్తులందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బాల భాస్కర్, శివప్రసాద్, మల్లేశ్వరరావు, అశోక్ కుమార్, నాగేశ్వరరావు, అరుణ్, ప్రమోద్, జగన్మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, జశ్వంత్, స్వామి, వైఎస్ఆర్, నవీన్, ప్రసాద్, మహిళా నాయకురాలు అర్పితా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 21(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ 296 డివిజన్ లో శ్రీ దసాఆంజనేయ స్వామి వారి ఆలయ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ దసాఆంజనేయ స్వామి వారి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజ్ యాదవ్, ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, దుండిగల్ పురపాలక మాజీ చైర్మన్ శంభిపూర్ కృష్ణవేణి కృష్ణ, తాజా మాజీ కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, పల్పనూరి మౌనిక విష్ణు వర్ధన్, నాచారం మురళి యాదవ్, మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు..

## దుండిగల్ సర్కిల్-59లో స్పెషల్ శానిటేషన్ తనిఖీలు



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి21(వాయిస్ టుడే): దుండిగల్ సర్కిల్-59, స్పెషల్ శానిటేషన్ లో భాగంగా కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ సందీప్ కుమార్ ఐఏఎస్ , దుండిగల్ సర్కిల్ పరిధిలోని స్పెషల్ శానిటేషన్ కార్యక్రమాలను పర్యవేక్షించినారు, ఉదయాన్నే మెయిన్ రోడ్స్, చౌరస్తాలు, జంక్షన్ పాయింట్స్ అన్ని, శుభ్రపరచాలని సూచించినారు, బహదూర్ పల్లి చౌరస్తా నుండి దూలపల్లి ఎండింగ్ పాయింట్ వరకు పరిశీలించినారు, రోడ్డు ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ లను ఆక్రమణలు గురి కాకుండా చూడాలని ఆదేశించినారు, చెత్తను ఎవరు బయట వేయకూడదని, చెత్తను మీ ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి మీ ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోలుకు అందించాలని సూచించినారు, అలా పడవేసిన వారిపైన జరిమానా విధిస్తామని తెలిపారు, అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా చెట్ల పొదలు పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రపరచాలని, గార్బేజ్ వనరబుల్ పాయింట్స్( జీవీపీ ) గుర్తించి తొలగించాలని, సూచించినారు, సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం లో ఉన్నందున , వ్యాపార సంస్థలు, హోటల్స్, షాపులు, ఎవరు సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడవద్దని సూచించినారు, ఈ కార్యక్రమంలో దుండిగల్ డిప్యూటీ కమిషనర్ ఎన్ .వెంకటేశ్వర నాయక్ , సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిఈఈ అన్వేష్ రెడ్డి, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏఈఈ అశోక్ కుమార్, ఏసిపి శ్రీనివాస్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, ఎస్ఎఫ్ఏలు, సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.



## బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభించిన మాద్రి పృథ్వీరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరువు పట్టణంలోని జేపీ కాలనీ జిహెచ్ఎంసి డివిజన్ పరిధిలోని స్వామి వివేకానంద ఇండోర్ స్టేడియంలో 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను మాద్రి పృథ్వీరాజ్ ఘనంగా ప్రారంభించారు. MDR ఫౌండేషన్ కో–ఫౌండర్ పృథ్వీరాజ్ గారు క్రీడా అభివృద్ధికి ఎప్పుడూ ముందుండే ఆయన, ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించడంతో పాటు కాసేపు ఆటలో పాల్గొని యువతకు స్ఫూర్తినిచ్చారు. క్రీడలు యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొంటూ, ఇలాంటి కార్యక్రమాలు మరింతగా జరగాలని ఆకాంక్షించారు.



## సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠా సభ్యుల గుట్టురట్టు

### ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసిన మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ మార్బుల్ షాప్ లో మాదాపూర్ ఎస్ ఓటీ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో చీణూా ఖష్ ప్రకారం అక్రమంగా నిల్వవున్న 2.7 కిలోల (ఙా×ఖవీ )డ్రగ్స్ తో పాటు 50 వేల నగదు ఎస్ ఓ టీ పోలీసులు స్వాదీనం చేసుకున్నట్లు శేరిలింగంపల్లి జోన్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ మీడియాకు వివరించారు. డ్రగ్స్ తరలిస్తున్న. నిందితులు రాజస్థాన్ కు చెందిన విస్నోయ్ హేతారామ్ (50) బర్ధన్ (56) జీ. సుభాష్ (21)లు ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కాగా రాజస్థాన్ కు చెందిన మరొక వ్యక్తి పరారైనట్లు మీడియా సమావేశంలో శేరిలింగంపల్లి డీసీపి శ్రీనివాస్ వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్ ఓ టీ మాదాపూర్ సీఐ అంజిరెడ్డి, అమీన్ పూర్ సీఐ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



## కాసుల అనన్యకు ఎస్ఎస్సీలో ఓవరాల్ టాపర్ అవార్డు

హైదరాబాద్, ఫిబ్రవరి 21: లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ అబిడ్స్ చదివిన కాసుల అనన్య ఎస్ఎస్ సీ పరీక్షల్లో 2024 -25 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ టాపర్ నిలిచింది. కాచిగూడ ప్రాంతానికి చెందిన కాసుల అనన్యను ఓవరాల్ టాపర్ అవార్డుతో స్కూల్ యాజమాన్యం సత్కరించింది. శనివారం స్కూల్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో మేజర్ శ్రీనివాస్ రావు, రెవరెండ్ బ్రదర్ ఆంథోనీ, బ్రదర్ జాకబ్, మిస్ సాహితి, భూషణ్, కె. భరద్వాజ, సమీర్ భార్గవ, డాక్టర్ యాసర్, అపోలి డిసౌజా లు కాసుల అనన్యకు అవార్డును అందజేసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో అనన్య తల్లిదండ్రులు కాసులు రమణ, కాసుల స్రవంతి పాల్గొన్నారు.

## అమరుల స్థూపానికి పులాభిషేకం.. సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



హైదరాబాద్, ఫిబ్రవరి 21: తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి ఆధ్వర్యంలో శనివారం అసెంబ్లీ ఎదురుగా గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి పులాభిషేకం, సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి తెలంగాణ ఉద్యమకారులు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో లో పెట్టిన విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు ప్రెస్ లో మాట్లాడుతూ గతంలో చెప్పిన విధంగానే తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజముల ఇంటి స్థలం ఇస్తామని ప్రకటించారు. ఈనెలాఖరులో సబ్ కమిటీ ఏర్పాటు చేసి, ఉద్యమకారులకు ఏమేమి కావాలో అన్ని చేస్తామని చెప్పినారు. అందుకు ఉద్యమకారులు అందరూ సంతోషిస్తూ.. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం కట్టుబడి ఉండాలని సుల్తాన్ యాదగిరి మాట్లాడారు. అందుకు గౌరవ సీఎం రేవంత్ రెడ్డి కి ఉద్యమ కారుల తరపున కృతజ్ఞతలు తెలియ చేశారు. కార్యక్రమంలో ఉద్యమ జేఏసీ నాయకులు మోత్కూరు మల్లేష్, అనుముల రవీందర్, రాజు, జానకిరెడ్డి , గిరిబాబు, రాజయ్య, జి. యాదగిరి, కె శ్యామల, డి. వెంకట లక్ష్మీ, భాగ్య, పి.కమల, వి.అరుణ, దేవుడు, ఏ.సమ్మయ్యా, రమేష్, డి.కోటేశ్వరరావు , నారాయణ,సామ్యూల్, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు స్ఫూర్తిదాయకం

**తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత బిఆర్ఎస్‌దే**

**బిడిఎల్ లో సంత్ సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి 15 లక్షల రూపాయలు సొంత నిధులు..**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్‌చెరులో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు..**

**భారీ ర్యాలీ..**



పటాన్ చెరు: పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని గిరిపుత్రులు, గిరిజనుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని.. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం భానూరు పరిధిలోని బిడిఎల్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం నిర్మాణానికి పదిహేను లక్షల రూపాయల సొంత నిధులు అందించనున్నట్లు ఆయన ప్రకటించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలను అధికారికంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం నుండి జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని అన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ ప్రభుత్వ ఉద్యోగ రంగాల్లో గిరిజనులకు పెద్ద పీట వేయడం జరిగిందని తెలిపారు. గిరిజన విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసం కోసం ప్రత్యేకంగా ఉపకార వేతనాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి రంగంలోనూ గిరిజన బిడ్డలు ఉన్నత స్థాయిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం గర్వకారణమని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలోని వెలిమెల, కొల్లూరు, రాళ్లకత్వ, ఐలాపూర్, కొత్తపల్లి తండాల పరిధిలో సొంత నిధులతో శ్రీ భవానీ మాత సేవాలాల్ మహారాజ్ దేవాలయాలను నిర్మించామని గుర్తు చేశారు. జయంతులు, వర్ధంతుల సమయాల్లోనే మహనీయుల సేవలను గుర్తించుకోవడం కాకుండా.. నిరంతరం వారి నుండి స్ఫూర్తి పొంది ముందుకు కొనసాగాలని సూచించారు. భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం మానవజన్మ అని.. పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నప్పుడే ఆ జన్మకు పరిపూర్ణత లభిస్తుందన్నారు.

ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ప్రారంభమైందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థులను నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ఉత్సవ సమితి ప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ముత్తమ్మ సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, బంజారా సంక్షేమ సంఘం, బంజారా ఉద్యోగ సంఘం ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## డాక్టర్ విఠల్ జోషికి మహాకవి పంపన భాషా సేవ విశిష్ట పురస్కారం ప్రధానం

హైదరాబాద్, ఫిబ్రవరి 21: అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్షరయాన్ విమెన్ రైటర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బేగంపేట లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కన్నడ సాహిత్య పరిషత్ తెలంగాణ అధ్యక్షుడు డాక్టర్ విఠల్ జోషి కి మహాకవి పంపన భాషా సేవా విశిష్ట పురస్కారాన్ని మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు ప్రధానం చేశారు. కన్నడ, తెలుగు భాషాభివృద్ధికి విఠల్ జోషి అందిస్తున్న సేవలను గుర్తించి మహాకవి పంపన భాషా సేవ విశిష్ట పురస్కారాన్ని అందజేసినట్లు అక్షరయాన్ విమెన్ రైటర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు అయినంపూడి శ్రీలక్ష్మి తెలిపారు. అవార్డు అందుకున్న అనంతరం విఠల్ జోషి మాట్లాడుతూ.. తెలుగు, కన్నడీయులను మరింతగా ఐక్యం చేయడానికి ఈ అవార్డు దోహదపడుతుందని పేర్కొన్నారు. అవార్డును అందుకోవడంతో తన బాధ్యతను మరింత పెంచినట్లయిందని ఆయన అన్నారు. భవిష్యత్ లో కన్నడ, తెలుగు భాషల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## భారత్-జపాన్ దేశ ప్రజల స్నేహ బంధం అపూర్వం

### భారత సాంస్కృతిక పర్యటనకు విచ్చేసిన జపాన్ బృందానికి ఘన సత్కారం



హైదరాబాద్, ఫిబ్రవరి 21: భారత్, జపాన్ దేశ ప్రజల మధ్య స్నేహ సంబంధాలు ఆరు దశాబ్దా లకు పైగా కొనసాగడం అపూర్వమైన విషయమని" వైఎంసిఏ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ప్రీస్ట్ లీ గైస్ అన్నారు. జపాన్ తూర్పు ప్రాంతం వైజ్ మెన్ క్లబ్ ల నిర్వహణలో సాయితమా వైఎంసిఏ నుంచి 8 మంది యువ సభ్యుల బృందం నగర పర్యటనకు విచ్చేసిన సందర్భంగా నారాయణగూడ లోని గ్రేటర్ హైదరాబాద్ వైఎంసిఏ గ్రౌండ్ లో వారు క్రీడాకారులతో ఉత్సాహంగా పాల్గొన్నారు. జపాన్ బృందం కుసునోకి యోసెయి, మియురాయుతో, నినోమియా దాయితో, ఒకాతోవా, సానోరికో, తాచిబనదా మువా, నకగావా కెంతారో, తమేగాయి తెరుతద లీడర్ లను వైఎంసిఏ ప్రతినిధులు పూలమాల, శాలువాతో సత్కరించి అభినందించారు. ఇలాంటి సాంస్కృతిక పర్యటనలు వివిధ దేశాల ప్రజల మధ్య స్నేహ సంబంధాలను, మైత్రిని పెంపొందిస్తాయని వారు అన్నారు. జపాన్ లోని నగోయ నగరం గుడ్ విల్ రాయబారి డాక్టర్ జి.ఉపేందర్ రెడ్డి, జి. వసుంధర, వేమరాజు విజయ కుమార్ తదితరులు మాట్లాడుతూ.. పర్యటనలో బాగంగా జపాన్ ప్రతినిధులు బారతదేశ సంస్కృతిని, సంప్రదాయాలను, ప్రజల జీవన విధానాన్ని, విద్యా బోధనా పద్ధతులను అధ్యయనం చేస్తారని తెలిపారు. అలాగే చరిత్రాత్మక కట్టడాలను సందర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వైఎంసిఏ ప్రధాన కార్యదర్శి ప్రీస్ట్ లీ గైయస్, డాక్టర్ బిజె వినయ స్వరూప్, హైదరాబాద్ క్లబ్ అధ్యక్షురాలు నిష్టల సుధామాల, బి.వి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహనతోనే బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణం

**నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు శ్రీధర్**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : చట్టాలపై అవగాహనతోనే భాధ్యతాయుతమైన సమాజం నిర్మితమవుతుందని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ అభిప్రాయపడటం జరిగింది.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత పవిత్రమైనవి మరియు పారదర్శకమైనవి. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి తమతో పాటు జీవిత భాగస్వామి మరియు తమపై ఆధారపడిన వారి చరాస్తులు, స్థిరాస్తులు, అప్పులు మరియు ఇతర ఆర్థిక వివరాలను నామినేషన్ పత్రాలతో సమర్పించే ప్రమాణ పత్రంలో పూర్తిగా వెల్లడించడం చట్టబద్ధమైన బాధ్యత.

భారత రాజ్యాంగంలోని 243–జెడ్–ఏ మరియు 243–కె నిబంధనల ప్రకారం పురపాలక ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణలో నిర్వహించబడతాయి. భారత సర్వోన్నత న్యాయస్థానం పలుమార్లు స్పష్టం చేసినట్లుగా, అభ్యర్థుల ఆస్తులు, అప్పులు మరియు నేర చరిత్రపై పూర్తి సమాచారం తెలుసుకోవడం ఓటర్ల ప్రాథమిక హక్కు.

తెలంగాణ పురపాలక చట్టం 2019 మరియు సంబంధిత ఎన్నికల నియమావళి ప్రకారం, అభ్యర్థులు తమ ప్రమాణ పత్రాలలో నిజమైన మరియు సంపూర్ణ వివరాలు ఇవ్వాలి. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 లోని సెక్షన్ 125–ఏ ప్రకారం కావాలని తప్పుడు సమాచారం ఇవ్వడం లేదా వాస్తవాలను దాచిపెట్టడం శిక్షార్హమైన నేరంగా పరిగణించబడుతుంది.

తెలంగాణ పురపాలక చట్టం 2019 లోని సెక్షన్ 233 మరియు పురపాలక ఎన్నికల పిటిషన్ నిబంధనలు 2020 ప్రకారం, ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తేదీ నుండి 45 రోజుల లోపు సంబంధిత జిల్లా న్యాయస్థానంలో ఎన్నికల పిటిషన్ దాఖలు చేయవచ్చు. ఒకవేళ ప్రమాణ పత్రంలో అసత్య సమాచారం లేదా ఆస్తుల గోప్యత నిరూపితమైతే, న్యాయస్థానం చట్టప్రకారం ఎన్నికను రద్దు చేయుటకు లేదా తగిన ఇతర ఉత్తర్వులు ఇవ్వుటకు అధికారము కలిగి ఉంటుంది. కావున ఓటర్లు అప్రమత్తంగా ఉండి అభ్యర్థుల వివరాలను పరిశీలించాలి. అక్రమాలు జరిగిన పక్షంలో చట్టపరమైన గడువు లోపల న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని మెట్టుశ్రీధర్ తెలిపారు

# మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జమ్మికుంట విద్యార్థికి అవార్డు

## అవని నుండి అంతరిక్షం వరకు అంతా సైన్స్ మయం



జమ్మికుంట ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే): జమ్మికుంట మండలంలో శనివారం రోజున మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్ లో మండలంలోని 12 ఉన్నత పాఠశాలల విద్యార్థులు టెస్టుకు హాజరయ్యారు. ఈ సెన్స్ టాలెంట్ టెస్టులో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల విద్యార్థి మిడిదొడ్డి సాయి క్రిష్ణ రెండవ స్థానంలో విజేతగా నిలిచి జిల్లా స్థాయి కి ఎంపిక కావడం మూలంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ అంటే మూఢ విశ్వాసాలను తొలగించి ఆధునిక టెక్నాలజీ, సాంకేతిక నైపుణ్యాల వైపు వెళ్లడమే సైన్స్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని విద్యార్థులకు సూచించారు. తదనంతరం జమ్మికుంట మండలం ఫిజిక్స్ ఫోరం అధ్యక్షులు ఎం.స్వామి మాట్లాడుతూ అవని నుండి అంతరిక్షం దాకా అంతా సైన్స్ తో ముడిపడి ఉందని, సైన్స్ అంటేనే కృత్యాలు, ప్రయోగాలు, అన్వేషణలు చేయడం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సామాజిక రుగ్మతలను రూపుమాపుతూ సైన్స్ సబ్జెక్టులో విద్యార్థులందరూ రాణించాలని కోరారు. సైంటిస్టుల జీవితగాథలను పఠిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని జీవితం లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండలం ఫిజిక్స్ ఫోరం టీచర్లు సంతోష్ కుమార్, యం. స్రవంతి మేడం సూచించారు. విజేత యం. సాయి క్రిష్ణ రెండవ స్థానంలో నిలవడంతో జమ్మికుంట (టౌన్) ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.



## యాదాద్రి కొండపైన బ్రహ్మోత్సవాలలో భాగంగా వటపత్ర శాయి అలంకరణ

### ఈ రోజు రాత్రి హంస వాహన అలంకార సేవపై భక్తులకు దర్శనం ఇవ్వనున్న నారసింహుడు

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజున ఉదయం వటపత్ర సాయి అలంకార సేవ చేశారు సాయంత్రం హంస వాహన అలంకార సేవలో తిరు మాడవీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శనమిచ్చిన నరసింహుడు. శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి అలంకార, వాహన సేవలు ప్రధానాలయంలో స్వామివారికి నిత్య ఆరాధనలు అనంతరం పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం.. స్వామివారిని ఉదయం వటపత్ర శాయి, విహరింపజేశారు. మేళతాళాలు మంగళ వాయిద్యాల హోరులో స్వామివారు మాడవీధుల్లో ఊరేగి భక్తులకు కనువిందు చేశారు.



## క్రమశిక్షణ,నిబద్ధతతో ప్రజల మన్నలను పొందేలా పని చేయాలి

### ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తు నిత్య జీవనంలో వాకింగ్, వ్యాయామం భాగం చేసుకోవాలి : జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య

రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయ అవరణ లోని పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్, సివిల్, హోమ్ గార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు. పరేడ్ లో భాగంగా సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ లను పరిశీలించిన అదనపు ఎస్పీ చంద్రయ్య. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్రతిరోజు ఉదయాన్నే కనీసం ఒక అరగంట వ్యాయామం, నడక ఏదో ఒకటి చేయాలని, సాధ్యమై నంత వరకు బయట ఆహారం తినడం మానివేయాలన్నారు. రెగ్యులర్ గా హెల్త్ చెకప్ చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ, యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్ కి ఉపయోగపడు తుందన్నారు. క్రమశిక్షణ తో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలాగా పనిచేస్తూ పోలీస్ శాఖకి, జిల్లా కి మంచి పేరు తెచ్చేలాగా పని చేయాలని అన్నారు.సిబ్బందికి ఏదైనా సమస్య వుంటే ఎప్పుడైనా తనను కలుసుకొని తమ సమస్యను తెలియజేసుకోవచ్చని అన్నారు. ఈ పరేడ్ లో ఆర్.ఐ లు సి.ఐ లు కృష్ణ, మధుకర్, యాదగిరి, రమేష్ ఎస్.ఐ లు కిరణ్ కుమార్, సాయి కిరణ్, జునైద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి,మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ



గంభీరావుపేట; ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పేట మండలం లో ఉప ముఖ్య మంత్రి, మంత్రుల బృందం పర్యటన నేపథ్యం లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. పర్యటన దృష్ట్యా గంభీరావుపేట మండలం లో ఏర్పాట్ల ను,హెలిప్యాడ్ ను ఎస్పీ స్వయం గా అధికారులతో కలిసి క్షేత్రస్థాయి లో పరిశీలించి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు.ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అనిల్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్ వాడి కేంద్రాలను సందర్శించిన కౌన్సిలర్ నెల్లుట్ల నరేష్

రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 26 వ వార్డు సంజీవయ్య నగర్ లోని అంగన్ వాడి కేంద్రాలను సందర్శించిన కౌన్సిలర్ నెల్లుట్ల నరేష్ , పిల్లలతో సరదాగా మాట్లాడుతూ, అంగన్వాడీ యూనిఫామ్ లు, స్వీట్లు,చాక్లెట్ లు పంపిణీ చేశారు. అంగన్ వాడి కేంద్రం లో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టి కి తీసుకురావాలని, పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని కోరారు. అంగన్ వాడి టీచర్ శోభ శాలువా తో 26 వార్డు కౌన్సిలర్ నెల్లుట్ల నరేష్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెల్లుట్ల వేణుగోపాల్, స్థానిక మహిళలు, యువకులు, ఆయా, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆయేషా మీరా హత్య కేసును ముగించిన విజయవాడ సీబీఐ కోర్టు

**ఆయేషా మీరా హత్య కేసు.. సీబీఐ తుది నివేదికకు కోర్టు ఆమోదం**

**ఆమె అవశేషాలను తల్లిదండ్రులకు అప్పగించాలని కీలక ఆదేశం**

**ఫిబ్రవరి 27న తెనాలిలో అంత్యక్రియలు జరపాలని నిర్దేశం**

**ప్రభుత్వ భద్రత నడుమ అంత్యక్రియలు జరపాలని స్పష్టం చేసిన న్యాయస్థానం**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర సంచలనం సృష్టించిన బీఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో విజయవాడలోని సీబీఐ ప్రత్యేక కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తును ముగిస్తున్నట్లు ప్రకటించిన న్యాయస్థానం.. వైద్య బృందం సేకరించిన ఆయేషా భౌతిక అవశేషాలను ఆమె తల్లిదండ్రులకు అప్పగించాలని సీబీఐని ఆదేశించింది. ఫిబ్రవరి 27న తెనాలిలో ప్రభుత్వ భద్రత నడుమ మత సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించాలని స్పష్టం చేసింది. ఆయేషా హత్య కేసులో నిందితులను గుర్తించడానికి తగిన ఆధారాలు లభించలేదని సీబీఐ ఇటీవల కోర్టుకు తుది నివేదిక సమర్పించింది. ఈ నివేదికను తాజాగా న్యాయస్థానం ఆమోదించింది. దర్యాప్తులో భాగంగా సీబీఐ అధికారులు ఆయేషా మీరా మృతదేహానికి రెండో సారి పోస్టుమార్టం నిర్వహించారు. గాంధీ ఆసుపత్రి వైద్యుల అభిప్రాయం తీసుకున్న అనంతరం అవశేషాలను సీబీఐ కోర్టు ముందుంచారు. ఈ క్రమంలో తమ కుమార్తె అవశేషాలను అంత్యక్రియల నిమిత్తం తమకు అప్పగించాలని కోరుతూ ఆయేషా తల్లిదండ్రులు షంషాద్ బేగం, సయ్యద్ ఇక్బాల్ బాషా పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు, ఫిబ్రవరి 27వ తేదీ తెనాలిలో అంత్యక్రియలు జరపాలని ఆదేశించింది. ఈ ప్రక్రియ మొత్తాన్ని సీబీఐ, రెవెన్యూ, పోలీసు అధికారులు, మత పెద్దల సమక్షంలో వీడియో రికార్డింగ్ చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. అవశేషాల తరలింపునకు ప్రత్యేక వాహనం, ఎస్కార్ట్, భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2007లో విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలోని హాస్టల్‌లో ఆయేషా మీరా దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే.




## మహిళ భద్రత పై విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

### సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి; రాజన్న సిరిసిల్ల జిల్లా షీ టీమ్

బోయినపల్లి; ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ ప్రతి రోజూ విద్యాసంస్థలు, మహిళలు పని చేసే ప్రదేశాలను సందర్శిస్తూ గుడ్ టచ్ / బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్ పోక్సో చట్టం, షీ టీమ్ సేవలు, మహిళా చట్టాల పై అవగాహన కార్యక్రమాల ను నిర్వహిస్తున్నారు. బోయిన పల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రభుత్వ పాఠశాలలను షీ టీమ్ బృందం సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి, వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని నిందితుల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఫిర్యాదు దారుల వివరాలు పూర్తిగా గోప్యం గా ఉంచబడతాయని సూచించారు సోషల్ మీడియా లో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తి గత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు ఈ కార్యక్రమం లో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారమే నా ధ్యేయం - నేను ప్రజల సేవకుడిని - మీకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటాను

### జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)

జమ్మికుంట ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం గ్రామంలో ఉన్న గ్రామ దేవతలను శుక్రవారం రోజున జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) స్థానిక కౌన్సిలర్స్ పొనగంటి రాము, పొన్నగంటి విష్ణు, తిరుపతి లతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ గ్రామంలో సమస్యలను స్థానిక కౌన్సిలర్లు నా దృష్టికి తీసుకొచ్చారని వాటిని తొందర్లోనే పరిష్కరిస్తామని అన్నారు. మోత్కులగూడెం పరిధిలో గల మూడు వార్డు పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని, ప్రజలకు ఏ అవసరం వచ్చినా అన్నివేళలా అందుబాటులో ఉంటానని, అన్ని వార్డులలో స్థానిక కౌన్సిలర్స్ సహకారంతో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తానని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వార్డు కౌన్సిలర్ లు పాల్గొన్నారు.



## ఘనంగా మల్యాల మండలం నూకపల్లిలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం

మల్యాల (వాయిస్ టుడే) : మల్యాల మండలం నూకపల్లి గ్రామంలో శంకరమ్మ--నరసయ్య దంపతుల ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు చెవులమద్ది శంకరమ్మ--నరసయ్య దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. వారి కుటుంబానికి గృహం కల్పించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు చెవులమాద్ది శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనకట్ల జలంధర్, సర్పంచులు దారం ఆది రెడ్డి, జంగిలి హనుమంతు, మరాఠీ సత్తయ్య, ఇట్టి రెడ్డి శ్వేత అంజిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మ్యక లక్ష్మణ్, బండి రవి గౌడ్, సతీష్ రెడ్డి, ఈతచెట్టు అంజయ్యతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందిరమ్మ గృహం కలల సాకారం కావడంతో శంకరమ్మ--నరసయ్య దంపతులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం పట్ల కృతజ్ఞతాభావం తెలిపారు.



## అంగన్వాడీలో ఆరోగ్యలక్ష్మి కమిటీ ఎన్నిక.

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఫిబ్రవరి 21 : మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో ఏ డబ్ల్యూ సి లో నూతనంగా ఆరోగ్యలక్ష్మి కమిటీ ఎన్నిక నిర్వహించారు. కమిటీ చైర్మన్గా సర్పంచ్ సంధ్య, ఉపసర్పంచ్ మారుతి, వివో సంధ్య, లావణ్య, లచే కమిటీ ఏర్పాటు చేశామని అంగన్వాడి సూపర్వైజర్ నిర్మల తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వరలక్ష్మి, అనూజ, తల్లులు, గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం 22 ఫిబ్రవరి 2026

# కొత్త జైపాల్ రెడ్డి పై అభిమానం చాటుకున్న తన వీరాభిమాని కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు ఓదెల నరేష్



బోయినపల్లి ఫిబ్రవరి 21 (వాయిస్ కూడా ప్రతినిధి): గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక పేద మధ్యతరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ శనివారం మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జైపాల్ రెడ్డి గంగాధర కి వచ్చిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసిన కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు ఓదెల నరేష్ నరేష్.నరేష్ ది చాలా పేద కుటుంబం అతని తల్లిదండ్రులు కూడా వృద్ధులు అయినా నరేష్ కొత్త జైపాల్ రెడ్డి మీద ప్రేమ అభిమానంతో 2010 నుండి జైపాల్ రెడ్డి పరిచయం అని గుర్తు చేసుకున్నారు. జైపాల్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో రాజన్న ఆశీర్వాదం కొండగట్టు అంజన్న ఆశీర్వాదం ఇప్పటికీ వారి కుటుంబం పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వికలాంగుడు ఓదెల నరేష్ తెలిపారు.

# స్వంత ఇల్లు కల నెరవేర్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు పట్టాభి గంగవ్వ శ్రీనివాస్



బోయినపల్లి ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే ప్రతినిధి) : నిరుపేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు సొంత ఇల్లు అనేది ఒక కళ ఆ కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వల్ల నా యొక్క కళ నెరవేరిందని వెంకట్రావుపల్లికి చెందిన పట్టాభి గంగవ్వ శ్రీనివాస్ అపర్ణ నరేష్ లు ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో మంజూరైన ఇందిరమ్మ ఇల్లును నిర్మించుకొని గృహ ప్రవేశం చేయగా ఈ కార్యక్రమంలో వెంకట్రావుపల్లి సర్పంచి ఇరువాలా సంధ్య- మహేందర్ ఉప సర్పంచ్ మోకిడేమారుతి బీసీ సెల్ చైర్మన్ కూస రవీందర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, ఏనుగుల కనకయ్య కొడిగాని వెంకటేష్ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డిమరియు ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, నల్లాల శ్రీకాంత్ పూదరి శ్రీనివాస్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# 1989 నుండి 2026 పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కరీంనగర్, ఫిబ్రవరి 21(వాయిస్ టుడే):సెంట్ ఆల్ఫోన్స్ ఫాదర్ టీ. సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్కూలు స్థాపించిన సంవత్సరం 1989 బ్యాచ్ నుండి 2026 బ్యాచ్ వరకు పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల సమ్మేళ కార్యక్రమంలో 1989 నుండి 2026 వరకు 37 సంవత్సరాల చదువుకున్న విద్యార్థులు పాల్గొని తమ స్కూల్లో గడిచిన పాత జ్ఞాపకాలను అందరితో పంచుకొని ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు.1993 1994 బ్యాచ్ కు చెందిన 71 మంది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణిత సాధించి స్కూల్ పేరును స్టేట్ ఫస్ట్ ప్లేసులో సాధించామని గర్వంగా చెప్పారు.అనంతరం ఫాదర్ టి సంతోష్ కుమార్ పూర్వ విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు.ఫాదర్ టి సంతోష్ కుమార్ ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,డాక్టర్ రాజేంద్రప్రసాద్,పెద్ది మల్లికార్జున్,కృష్ణ ప్రసాద్ రాజు, పూర్ణచందర్,ఈగ సంతోష్,ఎస్ఎస్ అరుణ్ కుమార్,డాక్టర్ అనిల్ కుమార్,సుమన్ విద్యార్థులు సన్మానించారు.



# గృహప్రవేశ వేడుకలకు హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పరిధిలోని మూడపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ఓ నూతన గృహప్రవేశ వేడుకకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెడుతున్న గృహ యజమాని కుటుంబ సభ్యులకు ఆయన ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్లు చేలుకల తిరుపతి, కచ్చకాయల ఎల్లయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఆశిరెడ్డిపల్లి సర్పంచ్ బొజ్జ మల్లేశం, ఉప సర్పంచ్ మూల మహేందర్ పాల్గొన్నారు. వీరితో పాటు పుల్కం లచ్చయ్య, నీరటి ప్రసాద్, వట్టిమళ్ళ రవి, బొజ్జ దేవయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కరీంనగర్లో కాషాయపు విజయంతో కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ స్టార్ట్

**కరీంనగర్ సెంటిమెంట్ గుబులు మొదలైంది.**

**రాష్ట్రంలో భవిష్యత్తు అంతా బిజెపిదే**

**వచ్చే నెలలో జరిగే శిక్షణా తరగతులను విజయవంతం చేయాలి**

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతి కుమార్**



కరీంనగర్, ఫిబ్రవరి 21(వాయిస్ టుడే):తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ప్రప్రథమంగా కరీంనగర్ గడ్డపై తొలిసారిగా మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవడం శుభ పరిణామని,కరీంనగర్ గడ్డ నుండే రాష్ట్ర చరిత్రను మార్పు చేసే అనేక ఘటనలు జరిగాయని,కరీంనగర్ సెంటిమెంట్ ను ఎంతోమంది బలంగా విశ్వసిస్తారని,సెంటిమెంట్ గుబులు అన్ని పార్టీలకు మొదలైందని,చరిత్ర తిరగరాసే విధంగా బల్దియాపై కాషాయ జెండా ఎగరవేసిన బీజేపీ ఇక తిరుగు లేదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతి కుమార్ అన్నారు.కరీంనగర్లోని సాయి మహాలక్ష్మి గార్డెన్స్ లో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కరీంనగర్ జిల్లా కార్యశాల ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన పట్ల తీవ్ర ప్రజా వ్యతిరేకత మొదలైందని,రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని, భవిష్యత్తు అంతా బిజెపి దేనన్నారు. ఉచితాలు,హామీలు,ఆరు గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ గారడి చేసి ప్రజలను తీవ్రంగా మోసం చేసిందన్నారు. రెండున్నర ఏళ్లలో కాంగ్రెస్ పూర్తిగా ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమాన్ని మరిచి సీఎం కూర్చిని కాపాడుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారన్నారు. వచ్చేనెల జరగబోయే ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.వ్యక్తి నిర్మాణం ద్వారా సంస్థ నిర్మాణం,సంస్థ నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం అని చాటి చెప్పిన పార్టీ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చూపెట్టిన మార్గంలో పార్టీ శ్రేణులు అందరూ నడవాలన్నారు.శిక్షణలో అనేక విషయాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని,ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రశిక్షణ ప్రోగ్రాంకు సంబంధించి పార్టీ శ్రేణులకు మార్గదర్శనం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు నిర్మలారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి,బత్తుల లక్ష్మీనారాయణ, పార్లమెంటు కన్వీనర్, కార్పొరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యావ్యవస్థలో సమూల మార్పులకు సర్కార్ శ్రీకారం

**డైట్ కళాశాలకు మహర్దశ: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

తిమ్మాపూర్, ఫిబ్రవరి 21(వాయిస్ టుడే):మారుతున్న కాలమాన పరిస్థితులు,పెరుగుతున్న అవసరాలకు తగ్గట్టు విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఆయన ఎల్ఎండీ కాలనీలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో 13.39 కోట్ల రూపాయలతో చేపట్టే ఆధునీకీరణ పనులకు జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో సమూల మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగానే విద్యాసంస్థల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందన్నారు.ఆ క్రమంలోనే ఇక్కడి డైట్ కళాశాలకు మహర్దశ పట్టనున్నదన్నారు. విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనతో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలన్నదే సర్కార్ ముఖ్యోద్దేశమని ఆయన పేర్కొన్నారు. నాణ్యమైన విద్య లేకపోతే సమాజం నష్టపోతుందన్నారు. అన్నివృత్తుల్లో గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తని, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే అవకాశం గురువులకే దక్కుతుందని ఆయన గుర్తు చేశారు. పాఠశాల తరగతి గదుల్లో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని,ఒక విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చే సామర్థ్యం ఒక్క ఉపాధ్యాయునికి మాత్రమే ఉంటుందన్నారు.ప్రావీణ్యం గల ఉపాధ్యాయుల్లో ఆత్మవిశ్వాసం మెండుగా ఉంటుందని,అందుకే ఉపాధ్యాయులు పాఠ్యాంశాల బోధనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపల్ శ్రీరాం మొండయ్య,తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్ర, మహాత్మా నగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, టీజీఈడబ్ల్యూఐడీసీ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ కృష్ణకుమార్,ఏఈ సయ్యద్ మక్దుమ్, కాంట్రాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి , శ్రీగిరి రంగారావు,చింతల లక్ష్మారెడ్డి,గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి,రజాక్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ తహసీల్దార్‌కు వినతి

**కోనరావుపేట మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత**



కోనరావుపేట,ఫిబ్రవరి 21( వాయిస్ టుడే): కోనరావుపేట మండల పరిధిలోని గోవిందరావుపేట తండాలో కేటాయించిన ప్రభుత్వ భూమిని కేవలం ప్రజా ప్రయోజనాలకే వినియోగించాలని, ప్రైవేటు నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదని కోరుతూ లచ్చపేట తండా గ్రామస్థులు శనివారం కోనరావుపేట తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు,గోవిందరావుపేట తండా పరిధిలో గతంలో ప్రభుత్వం రెండు ఎకరాల భూమిని ప్రజా అవసరాల కోసం కేటాయించింది. అయితే, ప్రస్తుతం కొందరు ప్రైవేటు వ్యక్తులు ఆ భూమిలో దేవాలయాలు లేదా ఇతర వ్యక్తిగత నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇది ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని తండా వాసులు ఆరోపిస్తున్నారు.

తమ తండా క్రమంగా విస్తరిస్తోందని, భవిష్యత్తులో ఇక్కడ ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్య ఉపకేంద్రం వంటి భవనాల నిర్మాణం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. ఒకవేళ ఈ భూమి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తే, భవిష్యత్తులో ప్రభుత్వ సౌకర్యాల కోసం భూమి ఎక్కడి నుంచి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ హక్కులను కాపాడుకోవడానికి ఎటువంటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో లచ్చపేట తండాకు చెందిన పలువురు గ్రామస్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. అధికారులు సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# పన్నులు వసూళ్లు చేసిన వార్డు అధికారులకు ఘన సన్మానం

హుజురాబాద్ ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే): హుజురాబాద్ మునిసిపాలిటీ పరిధిలో ఆస్తిపన్ను వసూళ్లలో మూడు వార్డులు 100% లక్ష్యాన్ని సాధించాయి. ఖలీల్ మహమ్మద్, వేల్పుల బాబు, బండ మోహన్ అను వార్డు అధికారులు నిర్ణయించిన గడువులో పూర్తిస్థాయిలో పన్ను వసూలు చేసిన సందర్భంగా వారికి మున్సిపల్ అధికారులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ సయ్యద్, మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.







# పెట్టుబడిదారీ వ్యవస్థకు సోషలిజమే ప్రత్యామ్నాయం

## సామ్రాజ్యవాద ధ దురాగతాలను ఎండగట్టాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



కరీంనగర్,ఫిబ్రవరి 21(వాయిస్ టుడే): పెట్టుబడుదారి వ్యవస్థ అత్యున్నత వికృత రూపం దాల్చిందని సోషలిజమే పెట్టుబడుదారి వ్యవస్థకు ప్రత్యామ్నాయమని,ఈ మధ్యకాలంలో ట్రంప్ నాయకత్వన అమెరికా చేస్తున్న దాడులు ఆక్రమణలు,విధ్వంసాలు రుజువు చేస్తున్నాయని, తమ దోపిడీని కొనసాగించేందుకు అంతర్జాతీయ మానవ హక్కులను,న్యాయ సూత్రాలను ఉల్లంఘిస్తున్నదని, సుంకాల పేరుతో ప్రపంచ దేశాలను బెదిరింపులకు పాల్పడుతున్నదని, మన దేశంపై కూడా సుంకాలు విధించి హెచ్చరికలు జారీ చేసిందని, అమెరికా సామ్రాజ్యవాదానికి దేశ ప్రయోజనాలను,మోడీ ప్రభుత్వం తాకట్టు పెడుతున్నదని సామ్రాజ్యవాద దురాగతాలను ప్రజలు ఎక్కడికక్కడ ఎండగట్టాలని సిపిఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఫిబ్రవరి 21న కమ్యూనిస్టు శ్రేణులు నిర్వహించుకునే రెడ్ బుక్ డేను జిల్లా కేంద్రంలోనీ ముకుంద లాల్ మిశ్రా భవన్లో రెడ్ బుక్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా బరితెగించిన సామ్రాజ్య వాదం అనే పుస్తకాన్ని పార్టీ నాయకులు సామూహిక పఠనం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఇజ్రాయిల్ ను ప్రోత్సహించి పాలస్తీనియన్లపై గత కొన్ని ఏళ్లుగా చేస్తున్న దాడులతో జరుగుతున్న మానవహననం ప్రతి ఒక్కరిని కదిలిస్తుందని, వెనుజులా దేశాధ్యక్షుడు మధురో తన భార్యను ఎత్తుకుపోయి నిర్బంధించడం, గతంలో ఇరాక్ పైన దాడి చేయడం, ఇప్పుడు ఇరాన్ పైన కాలు దువ్వడం లాంటి దుశ్చర్యలకు అమెరికా పాల్పడుతుందన్నారు. వెనుజులా పోరాటం కేవలం ఒక దేశం పోరాటం కాదనీ ఇది ప్రపంచ ప్రజల పోరాటం ఉన్నారు. చమురు కోసం కాదు, ఆత్మగౌరవం కోసం,ఒక వ్యక్తి కోసం కాదు,ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కు కోసం అనేది గుర్తుంచుకోవాలన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆర్థిక అసమానతలు సహజంగానే పెరుగుతున్నాయన్నారు. నిరుద్యోగం పేదరికం పెరిగిందని, మరోపక్క కొంత మంది కార్పొరేట్ శక్తుల, పెట్టుబడుదారుల దగ్గర సంపద భారీగా పోగుబడిందని అన్నారు. సోషలిజం మాత్రమే ఆర్థిక అంతరాలు లేని సమాజాన్ని సృష్టించమని కమ్యూనిస్టు ప్రణాళిక పేర్కొన్నదని ఇది అందరికీ ఆచరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, జి బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్,సుంకర సంపత్,జి.రాజేశం,అవిడ్ల రమేష్,డి నరేష్,జిల్లా నాయకులు తిప్పారపు సురేష్,గజ్జల శ్రీకాంత్,పుల్లెల మల్లయ్య, కనకరాజు, ప్రభాకర్,రాకేష్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే కూతురు

### గాయాలపాలైన వృద్ధురాలికి సపర్యలు చేసిన డాక్టర్ నాయిని గోదా విష్ణురెడ్డి



హనుమకొండ,వాయిస్ టుడే: వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె డాక్టర్ నాయిని గోదా విష్ణురెడ్డి మానవత్వం చాటుకున్నారు. డాక్టర్ నాయిని గోదా విష్ణురెడ్డి శనివారం ఉదయం వివాహానికి వెళ్తున్న క్రమంలో హనుమకొండలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ వద్ద ఒక వృద్ధురాలు రోడ్డు దాటుతున్న క్రమంలో ద్విచక్ర వాహనం వచ్చి ఆమెను ఢీకొట్టగా కింద పడిపోయింది. అదే సమయంలో అటుగా వెళుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె గమనించి వెంటనే తన వాహనాన్ని ఆపి గాయాలతో కింద పడిపోయిన వృద్ధురాలిని లేపి తీవ్రగాయమై చేతి నుండి రక్తం కారుతుండగా అది చూసి వెంటనే తన చేతిలో ఉన్న కర్చీఫ్ తో వృద్ధురాలి గాయానికి కట్టు కట్టి ఆటోలో నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి పంపించారు. ఆమె వ్యక్తిగతంగా వైద్యురాలు కావడంతో గాయాలైన వృద్ధురాలికి వెంటనే భాధ్యతగా ప్రథమ చికిత్స చేశారు. స్వయాన ఎమ్మెల్యే కుమార్తె ఒక వృద్ధురాలిపై చూపిన శ్రద్ధ పట్ల పలువురు డాక్టర్ నాయిని గోదా విష్ణు రెడ్డిని అభినందించారు.

## బిల్డర్లు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి



కాజీపేట,వాయిస్ టుడే: నగరంలో బిల్డింగ్ కన్ స్ట్రక్షన్స్ కు సంబంధించిన బిల్డర్లు ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి బిల్డర్లను కోరారు. శనివారం రాత్రి కాజీపేటలో స్థానిక బిల్డర్ మహమ్మద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో “నూరీ కన్ స్ట్రక్షన్స్” నూతన కార్యాలయాన్ని రాఘవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూరీ కన్ స్ట్రక్షన్స్ సంస్థ కాజీపేట పట్టణ అభివృద్ధికి తోడ్పడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంస్థ యజమానికి అభినందనలు తెలియజేస్తూ వ్యాపారంలో మరింత విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందెల విజయ్ కుమార్,సత్వరం మధుకర్,రావుల విద్యాసాగర్, మహిమూద్, రాజిరెడ్డి,కిషన్, అశోక్, మరియదాస్, స్థానికులు సోని, మహిమూద్, వ్యాపారవేత్తలు, ఇంజనీర్లు, కుటుంబ సభ్యులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## చట్టాల పై అవగాహన పెంచుకోవాలి..

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్



వ ా న ు వ ు కొ ం డ జిల్లా,వాయిస్ టుడే: పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.సురేష్ కోరారు. వరంగల్ అండర్ రైల్వే బ్రిడ్జి సమీపంలో గల పెరిక వాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రైల్వే గేట్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బాల్యవివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని తెలిపారు. బాలల హక్కులకు రక్షణ కల్పించాలని కోరారు. ఫోక్సో చట్టం గురించి వివరించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ప్రభాకర్,సోషల్ స్కూల్ అసిస్టెంట్,బిసిటియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి మాట్లాడుతూ పాఠశాలల్లో ఇటువంటి సదస్సులను నిర్వహిస్తూ విద్యార్థులను చైతన్యవంతం చేస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గిరిజన రైతులకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్‌కు వినతి

చేవెళ్ల... ఫిబ్రవరి 21(వాయిస్ టుడే) శంకర్ పల్లి మండల పరిధిలోని మోకిలా గ్రామ శివారులోని పొన్నగుట్ట తాండ గిరిజన రైతులు తమకు ప్రభుత్వం నుండి వచ్చిన అసైన్డ్ భూముల ను ఈ మధ్యకాలంలో ప్రభుత్వం తీసుకొని ఎకరాకు 800 గజాల చొప్పున రైతులకు ఇస్తున్నది. ఒరిజినల్ పట్టాదారులను ప్రభుత్వం వదిలేసి ఎలాంటి సంబంధం లేని వారిని చేర్చి వేరే ఇద్దరినీ చేర్చి అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఒరిజినల్ పట్టా పాస్ పుస్తకం పొందిన గిరిజన రైతులకు న్యాయం చేయాలని, సిపిఐ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ చంద్రారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ గిరిజన రైతులను మోసం చేయాలని చూస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకొని,గిరిజన రైతులకు న్యాయం చేయకపోతే జిల్లావ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు,చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం , శంకర్ పల్లి మండల కార్యదర్శి పి సుధీర్, నాయకులు రాజేందర్ గౌడ్, బద్దం శివారెడ్డి, రవి శంకర్ తదితరులు ఉన్నారు.

## హిందూ జూడో మహాసభ విజయవంతం చేయాలి

### హిందూ మహాసభ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 21: వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న ముధోల్ మండల కేంద్రంలో మహాసభ సంతు సమ్మేళనం(హిందూ జూడో మహాసభ) విజయవంత చేయాలని జిల్లా గౌరవ అధ్యక్షులు గంగాధర్ పటేల్ అధ్యక్షులుశంకర్ పటేల్ ఉన్నారు. నిర్మల్ పట్టణంలో వీరశైవ లింగాయత్ సంఘ భవనంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణ. లింగ ధర్మం ప్రచారం. మహాత్మ బసవేశ్వర ఆశయాల, సమాజంలో శాంతి స్థాపన కొరకు ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ముధోల్ మండల కేంద్రంలోని బసవ గార్డెన్ లో నిర్వహించి ఈ సమ్మేళనానికి దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సాధువు సొంతం మహారాజులు మహాఋషులు హాజరవుతరన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వీరశైవ లింగాయత్ బంధువులు ప్రజలు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్ పటేల్, జిల్లా బాధ్యులు సామ్రా పటేల్ మాధవ్ పటేల్ సాయి పటేల్ దత్తు పటేల్ రామేశ్వర్ పటేల్ చంద్రకళ నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.



## పండ్లు తింటే నిండు జీవితం సాధ్యం

### మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్

తొర్రూరు, ఫిబ్రవరి 21 వాయిస్ టుడే : నిత్యజీవితంలో ఆహారంలో పండ్లను భాగంగా చేసుకుంటే నిండు ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమని మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ సూచించారు. డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో శనివారం ఫ్రూట్స్ డే నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు 102 రకాల పండ్లను ప్రదర్శించారు. ఏ పండులో ఏ ప్రయోజనం దాగి ఉందో చార్టుల రూపంలో విద్యార్థులు వివరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ తో కలిసి చైర్మన్ శ్రావణ్ మాట్లాడారు.

నేటితరం ఆరోగ్యకరమైన ఆహారానికి దూరమవుతుందని, ప్యాకేజ్, జంక్ ఫుడ్ కు బానిస అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు పండ్లను భాగంగా చేసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ప్రకృతి మనకు ప్రసాదించిన అపురూప వరం పండ్లు అని, నిత్యం పండ్లు తీసుకోవడం వల్ల విటమిన్లు ఖనిజాలు పీచు పదార్థాలు లభించి గుండె జబ్బులు క్యాన్సర్ వంటి వ్యాధులు దరిచేరవన్నారు. ప్రతి సీజన్లో దొరికే పండ్లను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లను పాఠశాల యాజమాన్యం సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నాగిరెడ్డి, సంపత్, సునీత, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఇమ్మడి రాంబాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు, ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే) : అంగన్వాడి కేంద్రాల సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నాంచారి మడూరు సర్పంచ్ బంగారు రమేష్ తెలిపారు. శనివారం మండలంలోని నాంచారి మడూరు గ్రామ 1, 3 అంగన్వాడీ కేంద్రాలలో ఏఎల్ఎం ఎన్ సీ కమిటీని ఎన్నుకున్నారు. సర్పంచ్ కమిటీ చైర్మన్ గా,అంగన్వాడి టీచర్ కన్వీనర్ గా,11 మంది స్థానికులను సభ్యులుగా కమిటీని ఎనుకున్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు అందిస్తున్న గుడ్లు, ఇతర పౌష్టికాహారాన్ని సర్పంచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల ఆరోగ్యం కోసం అంగన్వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయని, పౌష్టికాహార లోపం తలెత్తకుండా సేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బి.యాకలక్ష్మి,ఏ. విజయలక్ష్మి,డాక్టర్ మాధవి, ఏఎన్ఎం శోభ, ఆశా కార్యకర్తలు సోమక్క, స్వరూప, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



## అయోడిన్ ఉప్పువినియోగం ప్రయోజనం

### మండల వైద్యాధికారి డాక్టర్ మానస

తొర్రూరు, ఫిబ్రవరి 21 వాయిస్ టుడే : సాధారణ ఉప్పు వాడకంకంటే అయోడిన్ కలపిన ఉప్పు వాడడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె మానస అన్నారు. శనివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో వైద్య సిబ్బందితో కలిసి పిల్లలకు ప్రత్యక్షంగా అయోడిన్ సాల్ట్ వాడటం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రయోగాత్మకంగా వివరించారు. విద్యార్థినీ,విద్యార్థుల ముందు అయోడిన్ కలిసి వున్న ఉన్న ఉప్పు నమూనా,అలాగే అయోడిన్ లేని ఉప్పు నమూనాల ప్రదర్శన చేశారు. అయోడిన్ ఉప్పు ప్రతినిత్యం ఉపయోగించడం వల్ల మెదడు పనితీరు చురుకవుతుందనీ,పిల్లల్లో శారీరక ఎదుగుదలకు దోహదపడుతుందనీ,అలాగే థైరాయిడ్ గ్రంథిని చురుకుగా ఉంచుతుందనీ తదితర ప్రయోజనాలను వివరించారు. ప్రతిరోజు విధిగా వంటకాల్లో తప్పనిసరిగా అయోడిన్ ఉప్పును వినియోగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వాతి,ఉపాధ్యాయులు సరిత, సునిత, సంధ్యారాణి, ప్రవీణ్ కుమార్,శిరీష, యమున,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ఎన్నికల హామీల ప్రకారం వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలో కల్పిస్తామని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ , స్పందన దివ్యాంగుల జిల్లా ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ అన్నారు. బుధవారం నిర్మల్ సోషల్ మీడియా కార్యాలయంలో మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య దృష్టికి తీసుకెళ్లామని వారు సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే దివ్యాంగులకు 6000? రూపాయలు పెన్షన్ కూడా వెంటనే మంజూరు అవుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వికలాంగుల అభివృద్ధికి కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ఇందులో జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం 22 ఫిబ్రవరి 2026

# గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 21: గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసే దిశగా సమగ్ర ప్రణాళికతో కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. శనివారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇనిస్ట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాత క్యాంపస్ నందు నిర్వహించిన రెండవ విడత నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని అశ్వరావుపేట, దమ్మపేట, దుమ్ముగూడెం, ములకలపల్లి, జూలూరుపాడు, టేకులపల్లి, ఇల్లందు, లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన మొత్తం 233 మంది నూతన సర్పంచులకు 17-02-2026 నుండి 21-02-2026 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడినట్లు కలెక్టర్ తెలిపారు సర్పంచులు పంచాయతీరాజ్ చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, గ్రామస్థాయిలో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు చట్టబద్ధమైన అధికారాలు బాధ్యతలను సముచితంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీల పరిపాలన విధానం, గ్రామాభివృద్ధి కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన, బడ్జెట్ నిర్వహణ, ఆర్థిక పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించబడినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, సామాజికాభివృద్ధి, పేదరిక నిర్మూలన తదితర సంక్షేమ కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలవ్వాలంటే సర్పంచులు నాయకత్వ లక్షణాలతో ముందుండాలని ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రాథమిక సదుపాయాల కల్పన, శుద్ధి త్రాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, విద్యుత్ సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం కార్యాచరణలో పెట్టి, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచులందరూ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. శిక్షణ పూర్తిచేసుకున్న సర్పంచులకు ఈ సందర్భంగా ధ్రువీకరణ పత్రాలు అందచేశారు . కార్యక్రమం ముగింపు సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు జిల్లా కలెక్టర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్రత్ వలి, ఏపీవో రంగ, ఎస్‌బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బైంసా పట్టణంలో వివాహ కార్యక్రమాలకు హాజరైన మాజీ శాసనసభ్యులు బోస్లె నారాయణ రావు పాటిల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 21 : బైంసా పట్టణంలో నిర్వహించిన పలు వివాహ కార్యక్రమాలకు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు బోస్లె నారాయణ రావు పాటిల్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివాహ వేడుకల్లో పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందమయంగా, ఐశ్వర్యవంతంగా సాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ రావు పాటిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే, మాజీ ఎంపిపి చంద్రకాంత్ యాదవ్, బేంబర్ సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు రవి పురాంశెట్టి, దేవిదాస్ కార్యకర్తలు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.



## కుంటాల మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 21: సుర్యపూర్ మరియు దౌనెల్లీ గ్రామాలకు (బీఎస్ఎన్ఎల్) టవర్ మంజూరు. కుంటాల మండల కేంద్రంలో సంక్షేమం--అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూన్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్. కుంటాల మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఆయా గ్రామాలకు చెందిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 37 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండలంలోని సాంకేతిక సమస్యలపై తక్షణ స్పందన చూపిన ఎమ్మెల్యే, సూర్యాపూర్ మరియు దౌనెల్లి గ్రామాల్లో నెలకొన్న నెట్‌వర్క్ సమస్యలను పరిష్కరించేందుకు (బీఎస్ఎన్ఎల్) టవర్ మంజూరు పత్రాన్ని గ్రామ ప్రజాప్రతినిధులకు అందజేశారు. దీంతో ఆ గ్రామాల ప్రజల చిరకాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని పేర్కొన్నారు. అలాగే మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై సమగ్రంగా సమీక్షించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు.



## బాధిత కుటుంబానికి అండగా మోహనరావు పటేల్ ప్రజా ట్రస్ట్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే ) ఫిబ్రవరి 21: సిరిపెల్లి గ్రామంలో ఇటీవల షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధమైన విషయము తెలిసిందే. ఇంట్లో నివసిస్తున్న సాయవ్వ కుటుంబానికి కేవలం వేసుకున్న దుస్తులు మిగిలాయి. సంవత్సరానికి సరిపోయే వంట సామాగ్రి మొత్తం కాలిపోయింది. కొంత నగదు, ఇంటి కాగితాలు ఏమి మిగలకుండా మంటల్లో కాలి బుడిదైపోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మోహన్ రావు పటేల్ ఈరోజు సిర్పేలి గ్రామానికి వెళ్లి ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి లినెల రోజులకు సరిపడే బియ్యము, అదేవిధంగా తన వంతుగా ఆర్థిక సాయం అందించాలన్న ఉద్దేశంతో చెక్కు రూపంలో డబ్బులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ ఆరేపల్లి సతీష్, మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ సర్పంచ్ దత్తురాం పటేల్, పల్సి సర్పంచ్ రాములు, గ్రామ యువ నాయకుడు సబ్బిడి రాజు, గణేష్, గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది. మోహన్రావు పటేల్ గారు మాట్లాడుతూ ఐదు జరగరాని సంఘటనలు జరిగినప్పుడు ప్రజా ట్రస్ట్ అందుబాటులో ఉండి కావాల్సిన సదుపాయాలను లేదా ఆర్థికంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. అదేవిధంగా సిరిపెల్లి గ్రామస్తులు జరిగిన సంఘటన తెలుసుకొని గ్రామానికి వచ్చి ఆర్థికంగా ఆదుకున్న మోహన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముధోల్ లిమాజీ ఎంపీపీ సుభాష్ పటేల్ పాల్గొనడం జరిగింది.

## ఎస్ జీ ఎఫ్ ఆధ్వర్యంలో పుస్తకాల వితరణ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 21: ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఎస్ జి ఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఉమెన్స్ గిల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు శనివారం కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తకాలను అందజేశారు. వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే , ఇతర విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను అందజేయడం జరిగింది. ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, సభ్యుడు చిరపంగి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయం లో లైబ్రేరియన్ జి.మణి మృదుల కు అందజేశారు ఈ సంద ర్భంగా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, గ్రంథపాలకురాలు కృతజ్ఞతలు తెలిపారు.





## 108 అంబులెన్స్‌ను తనిఖీ చేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 21: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ జిల్లాలో నడుస్తున్న 108 అంబులెన్స్ వాహనాలపై సమగ్ర తనిఖీ ఆడిట్ నిర్వహించారు. ప్రజలకు అత్యవసర వైద్య సేవలు సమర్థవంతంగా, వేగవంతంగా అందుతున్నాయా అనే దానిపై ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీ సందర్భంగా వాహనాల బయటి లోపలి పరిస్థితి, టైర్లు (స్టెప్నీ సహా), హెడ్‌లైట్లు, ఇండికేటర్లు, సైరన్ పీఏ సిస్టమ్ పనితీరు, జీపీఎస్ వ్యవస్థ పని స్థితి, ఇంధన స్థాయి లాగ్‌బుక్ నిర్వహణను పరిశీలించారు. అదేవిధంగా ఆర్సీ, ఇన్సూరెన్స్ పొల్యూషన్ సర్టిఫికేట్ల చెల్లుబాటు స్థితిని ధృవీకరించారు. వైద్య పరికరాలలో ఆక్సిజన్ సిలిండర్ ప్రెషర్ స్థాయి, బీవీఎం (వయోజనులు పిల్లల కోసం), సక్షన్ యంత్రం, బీపీ యంత్రం, స్టెతస్కోప్, గ్లూకోమీటర్, పల్స్ ఆక్సీమీటర్, స్ట్రెచర్, స్పైన్ బోర్డ్, సర్వైకల్ కాలర్లు, డెలివరీ కిట్ ఇతర అత్యవసర పరికరాలను తనిఖీ చేశారు.

అలాగే ఔషధ కిట్‌లో అడ్రినలిన్, అట్రోపిన్, డెక్స్ట్రోస్, ఐవీ ద్రావణాలు తదితర అత్యవసర మందుల లభ్యత గడువు తేదీలను పరిశీలించారు. అంబులెన్స్‌ల శుభ్రత, లీనెన్ పరిస్థితి, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ విధానం, పీపీఈ కిట్లు హ్యాండ్ శానిటైజర్ల లభ్యతను కూడా ధృవీకరించారు. ప్రజలకు అత్యవసర సేవలు ఎటువంటి లోపాలు లేకుండా అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పిలుపు



వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ప్రతినిధి : పల్లెల సర్వతోముఖాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు అంకితభావంతో పనిచేయాలని పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో నూతన సర్పంచుల కోసం నిర్వహించిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణలో పొందిన అవగాహనను గ్రామాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శక పాలన అందించడం సర్పంచుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.

### నిధులు, విధులను సక్రమంగా వినియోగించాలి

నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ అన్ని వర్గాల సమన్వయంతో గ్రామాల సమగ్రాభివృద్ధి సాధించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించాలని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో మమేకమై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీలను ఆదర్శవంతమైన స్థానిక సంస్థలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, పారదర్శకతతో పాటు బాధ్యతాయుత వైఖరిని పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో, ఇన్‌చార్జ్ జిల్లా పంచాయతీ అధికారి జానకిరెడ్డి, డీఎల్పీవోలు అనిత, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



## గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి సమీక్ష సమావేశం

### ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి.ఎం వినోద్ కుమార్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 21: నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి చర్యలు తిసుకుంటున్నట్లు ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి.ఎం వినోద్ కుమార్ తెలిపారు. గల్ఫ్ కార్మికుల ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ, గల్ఫ్ పాలసీ రూపకల్పనకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం నుంచి వివిధ గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం సమగ్ర ఎన్ఆర్ఐ పాలసీని రూపొందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే కమిటీ, నిర్మల్ జిల్లాలో పర్యటించిందని తెలిపారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికులకు ఏ విధమైన పాలసీలు పాలసీలు రూపొందించాలన్న విషయంపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా తెలుసుకునేందుకు గల్ఫ్ వలస కార్మికులు, వారి కుటుంబాలతో వివరాలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. జిల్లా నుంచి గల్ఫ్ దేశాలకు వలసలు అధికంగా ఉన్నాయని, గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికులకు ఆయా దేశాల చట్టాలు, కార్మిక చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. లైసెన్సులు కలిగిన ఏజెన్సీల ద్వారానే కార్మికులు విదేశాలకు వెళ్లేలా చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున 'టామ్ కామ్' ద్వారా కార్మికులకు విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని, దీనిపై గ్రామీణ స్థాయిలో విస్తృత అవగాహన అవసరమని అభిప్రాయపడ్డారు. గల్ఫ్ దేశాలలో సమస్యల్లో చిక్కుకున్న కార్మికులకు సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.

జిల్లాలో వినూత్నంగా గల్ఫ్ కార్మికుల కొరకు ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో గల్ఫ్ కార్మికుల సహాయార్థం హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ గల్ఫ్ దేశాలలో చిక్కుకున్న పలువురు కార్మికులను కలెక్టర్ చొరవతో సురక్షితంగా స్వదేశానికి రప్పించగలిగినట్టు వివరించారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు, సంబంధించిన వివిధ శాఖలు సమన్వయంతో పని చేస్తూ కృషి చేస్తున్నాయని తెలిపారు.

ఎన్ఆర్ఐ అడ్వైజరి కమిటీ బృందాన్ని, అధికారులని పలువురు శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డి, సభ్యులు చెన్నమనేని శ్రీనివాసరావు, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంజీర నదిలో దూకి ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య

వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: న్యాల్కల్ బిడ్డ నేను చనిపోతున్నా.. మీరందరు క్షేమంగా ఉండండి అంటూ ఓ తండ్రి తన కూతురుకు వీడియో కాల్ చేసి మంజీరా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం చాల్కి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి హద్నూర్ ఎస్ఐ సుజిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామానికి చెందిన పాపన్న(42) అనే వ్యక్తి గత కొంత కాలంగా నారాయణ ఖేడ్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ఇంట్లో ఏం జరిగిందో ఏమో కాని తన ద్విచక్ర వాహనంపై న్యాల్కల్ మండలం చాల్కి గ్రామ సమీపంలో గల ఎన్ఏపి ట్యాంకు (మంజీరా నది) వద్దకు వచ్చి తన కూతురైన స్వామికి వీడియో కాల్ చేసి అమ్మా.. నేను చనిపోతున్నా.. తమ్ముడు.. నీవు జాగ్రత్తంగా ఉండండి అంటూ ఫోన్ కట్ చేశారు. దీంతో వెంటనే కూతురు స్వామి, కుమారుడు హర్షతోపాటు బంధువులు, కుటుంబ సభ్యులు సంఘటన చేరుకున్నాడు. అప్పటికే అక్కడ పాపన్నకు సంబంధించిన దుస్తులు, పాదరక్షలు, బైక్ ఉండడంతో ఈ వస్తువులు తన తండ్రేనని నిర్ధారించుకొని నేరుగా హద్నూర్ పీఎస్ లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హద్నూర్ పోలీసులు వ్యక్తి అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. మంజీరా నదిలో దూకి ఆర్టీసీ డ్రైవర్ పాపన్న మృత దేహం కోసం మత్స్యకారుల సహకారంతో గాలింపుచర్యలు చేపట్టి శనివారం మృతదేహాన్ని వెలికి తీశారు. ఇదిలా ఉండగా పాపన్న భార్య శశిరేఖ గత నాలుగేళ్ల క్రితం మృతి చెందగా కూతురు, కొడుకులను సాదుకుంటూ ఆర్టీసీ డ్రైవర్ గా కొనసాగాడు. ఈ మేరకు మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుజిత్ తెలిపారు.





# ఏసుక్రీస్తు రక్షణ సువార్త మహాసభలు

## భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



వాయిస్ టుడే, ఝరాసంగం (ఫిబ్రవరి 21): సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని బోరేగావ్ గ్రామంలో శుక్రవారం రాత్రి ఏసుక్రీస్తు రక్షణ సువార్త మహాసభలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నూతన సర్పంచులు మరియు రాజకీయ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు నాగేంద్ర పాటిల్, అభిలాష్ రెడ్డి, రవి పాటిల్, శివమణి పాటిల్, సోహెల్, అమృత్, జైరాజ్, ఇమ్రాన్ మరియు మాజీ సర్పంచ్ జగదీశ్వర్, నాయకులు నాగన్న, న్యాయవాది షకీల్ తదితరులు పాల్గొని ప్రార్థనలు చేశారు. ?దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలని, గ్రామాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు కోరుకున్నారు. ఈ సువార్త మహాసభలలో గ్రామ పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# విద్యార్థులు శ్వాసపై ధ్యాస ఉంచాలి

## పిరమిడ్ ఆధ్వర్యంలో శిక్షణ. మార్చి 1న శాకాహార ర్యాలీ

ఝరాసంగం (వాయిస్ టుడే) : విద్యార్థుల్లో ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెంపొందించేందుకు శ్వాసపై ధ్యాస (బ్రీతింగ్ టెక్నిక్స్) ఉంచాలని పిరమిడ్ యోగ శిక్షకులు సతీష్, జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. శనివారం ఝరాసంగం, కుప్పా నగర్‌లోని జడ్పీ హైస్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్, జ్యోతిబా పూలే పాఠశాలల్లో "శ్వాసపై ధ్యాస" అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్వాసను సక్రమంగా నియంత్రించడం ద్వారా ఒత్తిడి తగ్గి, చదువులో ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయం శ్వాసాభ్యాసం చేయడం వల్ల జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం మెరుగుపడతాయని సూచించారు. మార్చి 1న జహీరాబాద్ పట్టణంలో నిర్వహించనున్న శాకాహార ర్యాలీకి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యేకు సన్మానం

రాయికల్ మండలంలోని భూపతి పూర్ గ్రామ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవల సందర్భంగా జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం ఆయనను వేములవాడ అర్చకులు వేముగంటి గిరిధరాచార్యులు, ఆలయ అర్చకులు కాకుస్తం వెంకటకృష్ణ, వెంకటరమణ ఆశీర్వచనాలతో ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంజీవ చారి నాయకులు మహేందర్ గౌడ్, చంద్రశేఖర్,శేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ,ముత్యం రెడ్డి, హరీష్ వార్డ్ మెంబెర్స్ పృథ్వీ, రాము పాల్గొన్నారు.

# విలువిద్యలో సంజన సృజన



సుజాతనగర్, కొత్తగూడెం పట్టణం : మారుమూల గ్రామానికి చెందిన ఆదివాసీ చిన్నారి బత్తుల సంజనశ్రీ విలువిద్యలో రాణిస్తూ పతకాలు సాధిస్తోంది. వివిధ పోటీల్లో 19 పతకాలు సాధించిన సంజనశ్రీ భారత్‌కు ఆర్చరీలో భవిష్యత్ తారగా ఎదగాలని కలలు కంటోంది. సుజాతనగర్ మండలం పాత అంజనాపురం గ్రామానికి చెందిన బత్తుల రామకృష్ణ, శశికళా దంపతుల కుమార్తె సంజనశ్రీ. తండ్రి వ్యవసాయ కూలీ, తల్లి అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు. సొంత గ్రామంలో 4వ తరగతి వరకు చదువుకుంది. ఆర్చరీలో ఆసక్తిని గమనించిన బాబాయి అనిల్ సంజనను ఖమ్మంలో శిక్షణ ఇప్పించారు. నైపుణ్యం సాధించిన సంజనశ్రీ గుండాల మండలం కాచనపల్లి క్రీడా పాఠశాలలో సీటు సాధించింది. పాఠశాలలో 8వ తరగతి చదువుతూనే ఆర్చరీ శిక్షకుడు మారప్ప నేతృత్వంలో కఠోర సాధన చేస్తోంది. రాష్ట్రంలో జరగిన వివిధ పోటీల్లో పాల్గొని 19 పతకాలు సాధించి సత్తా చాటింది. ఏటూరు నాగారంలో జనవరి 7, 8, 9 తేదీల్లో జరిగిన 6వ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో నాలుగు విభాగాల్లో ప్రథమ బహుమతులు నాలుగు పతకాలు సాధించింది. గతేడాది మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో నిర్వహించిన అండర్ 14 ఆర్చరీ పోటీల్లో ప్రథమ బహుమతి, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ఏకలవ్య మోడల్ పాఠశాలలో బహుమతి గెల్చుకుంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో నిర్వహించిన అంతర్రాష్ట్ర ఆర్చరీ పోటీల్లో పాల్గొని ప్రశంసలందుకుంది. పేద కుటుంబానికి చెందిన సంజనశ్రీ మెరుగైన శిక్షణ, ఆర్థిక ప్రోత్సాహం అందిస్తే ఆర్చరీలో అద్భుతాలు సృష్టించే అవకాశం ఉంది.

# భూ వివాదంతోనే కాంగ్రెస్ నాయకుడి హత్య

## నిందితులిద్దరి అరెస్టు

దుబ్బాక: కాంగ్రెస్ నాయకుడి హత్య కేసులో నిందితులిద్దరిని పోలీసులు అరెస్టు చేసిరిమాండుకు తరలించారు. శనివారం రాత్రి దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో కేసు వివరాలను సిద్దిపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి వెల్లడించారు. దుబ్బాక పురపాలికలోని చెల్లాపూర్ వార్డుకు చెందిన రామవ్వ అనే వృద్ధురాలు తన 11 ఎకరాల వ్యవసాయ భూమిని 1993లో కుమార్తె నూతి రాధ పేరున రిజిస్ట్రేషన్ చేయించారు. దీంతో ఆమె కుమారుడు పెద్దబాల్‌రెడ్డి, కోడలు రేణుక ఆ భూమిని తమ పేరున రిజిస్ట్రేషన్ చేయాలని పలుమార్లు రాధపై ఒత్తిడి తీసుకొచ్చారు. కొన్నేళ్లుగా అన్నాచెల్లెలు మధ్యభూ వివాదం నడుస్తోంది. గతేడాది జులైలో రేణుక భర్త పెద్దబాల్‌రెడ్డి అనారోగ్యంతో మరణించాడు. ఇదే అదనుగా భావించిన వారి సమీప బంధువు, కాంగ్రెస్ నాయకుడు వంగ బాల్‌రెడ్డి(61) వివాదాస్పద భూమి విషయంలో మధ్యవర్తిగా వచ్చారు. సదరు భూమిని రాధ నుంచి అతడి సోదరి నీరజ పేరున కొనుగోలు చేసి మూడు నెలల క్రితం రిజిస్ట్రేషన్ చేయించారు. అప్పట్నుంచి బాల్‌రెడ్డి, రేణుక మధ్య మరిన్ని గొడవలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలోనే భూమిని శుక్రవారం జేసీబీతో చదును చేయిస్తున్న బాల్‌రెడ్డి, నీరజ వద్దకు రేణుక, ఆమె కుమారుడు సోమేశ్వర్‌రెడ్డి వచ్చి మళ్లీ గొడవ పడి పనులు నిలిపివేయించారు. అంతేకాదు బాల్‌రెడ్డిని చంపితేనే వారు భయపడి తమ పేరుపైరిజిస్ట్రేషన్ చేసి ఇస్తారని భావించి పథకం రచించారు. ఇంట్లో ఉన్న కత్తి తీసుకొని బైక్‌పై చదునుచేస్తున్న భూమి వద్దకు వచ్చారు. అక్కడే ఒక వ్యవసాయ బావి సమీపంలో ఒంటరిగా ఫోన్ మాట్లాడుతున్న బాల్‌రెడ్డితో వాగ్వాదానికి దిగి అతడిపై దాడి చేశారు. సోమేశ్వర్‌రెడ్డి కత్తితో బాల్‌రెడ్డి ఛాతిపై, వీపు వెనక భాగంలో పొడవగా రేణుక సహకరించారు. బాల్‌రెడ్డి చనిపోయాడని నిర్ధారించుకున్న అనంతరం వారు అక్కడ్నుంచి పరారయ్యారు. కేసు దర్యాప్తులో భాగంగా దుబ్బాక సీఐ రాజేశ్ సిబ్బందితో కలిసి వారిని అదుపులోకి తీసుకున్నారు.

# వార్డు మెంబర్‌ల మొదటి విడత శిక్షణ పూర్తి



రాయికల్( వాయిస్ టుడే) : రాయికల్ మండలంలోని మొదటి విడత పద్నాలుగు గ్రామ పంచాయితి ల వార్డు మెంబర్ లకు ఆల్లిపుర్ రైతు వేదికలో గత ఐదు రోజులుగా జరుగుతున్న శిక్షణ పూర్తి అయ్యింది. ఇట్టి కార్యక్రమానికి అథితిగా వచ్చిన ఎపిఓ సుష్మా మాట్లాడుతు శిక్షణ లో నేర్చుకున్న విషయాలను వార్డు సభ్యులు తమ పరిధిలోని గ్రామ అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. మరియు ట్రైనర్ ఎలిగేటి నరేష్ మాట్లాడుతు.. గ్రామ పాలనలో వార్డు సభ్యులు అత్యంత కీలకమని, వారు తమ విధులు మరియు బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. గత ఐదు రోజులుగా వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీ నిధుల వినియోగం, గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, వార్డు సభల నిర్వహణ మరియు పారిశుద్ధ్యం వంటి అంశాలపై సమగ్ర శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.వార్డు మెంబర్ అత్తినేనీ వనిత మాట్లాడుతూ గ్రామ సమస్యల పైన మాకున్న అనుభవానికి ఈ శిక్షణ తోడు కావడం వలన మా వార్డు సమస్యల పరిష్కారం చేసుకోగలం అనే నమ్మకం కలిగింది. అధికారులతో, ప్రజా ప్రతినిధులు తో సమన్వయం చేసుకుంటూ గ్రామ అభివృద్ధి లో భాగస్వామ్య చేసుకొని గ్రామ అభివృద్ధి కి తోడ్పటు అందిస్తామని తెలిపారు .



# మహిళల కోసం సురక్షిత ప్రయాణ సౌకర్యం సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష పంకజ్

## ఎస్ఎస్ఎస్‌సి--న్యూల్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'షీ--షట్లర్' ఉచిత బస్సు ప్రారంభం

వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: షీ--షట్లర్" పేరుతో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించినట్లు ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉచిత



ప్రయాణ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ మహిళల భద్రత, సురక్షిత ప్రయాణానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఎస్ఎస్ఎస్‌సి ఆధ్వర్యంలో న్యూల్యాండ్ ఫౌండేషన్ సహకారంతో ఈ నూతన 'షీ--షట్లర్' బస్సును ప్రారంభించామని చెప్పారు. జిల్లాలో ప్రజలు, పరిశ్రమల భద్రత, ట్రాఫిక్ సమస్యల నియంత్రణతో పాటు మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టాలనే లక్ష్యంతో ఈ సొసైటీని ఏర్పాటు చేశామని, పోలీసు శాఖ--పరిశ్రమల అనుసంధానంతో ఇది పనిచేస్తోందన్నారు. ఈ బస్సు ఇస్నాపూర్ నుంచి ఇంద్రకరణ్ రూట్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు నడుస్తుందని తెలిపారు. ఆ మార్గంలో ప్రయాణించే మహిళలు, పాఠశాల విద్యార్థులు ఈ ఉచిత సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. బస్సు జీపీఎస్‌కు అనుసంధానమై ఉండటంతో ప్రస్తుత స్థానం, సమయ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. మహిళలు తప్పనిసరిగా 'టి--సేఫ్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని తమ ప్రయాణ వివరాలను అందులో అప్లోడ్ చేయాలని, తద్వారా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ చేస్తారని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్‌సి జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, ట్రెజరర్ రమణారెడ్డి, ఎస్ఎస్ఎస్‌సి మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, ఐలా పాశమైలారం కమిటీ సభ్యులు, న్యూల్యాండ్ కంపెనీ సెక్రటరీ శారద, హెచ్‌ఆర్- ఐఆర్ డి.వి.రెడ్డి, హెచ్‌ఆర్ డీజీఎం సూర్య భగవాన్, న్యూల్యాండ్ ఫౌండేషన్ సిఎస్ఆర్ యాదగిరి, అడ్మిన్ నవీన్, రఘునాథ్, ప్లాంట్ హెడ్ మహేష్ జోషి తదితరులు పాల్గొన్నారు.



# 16వ వార్డు స్థానిక షరీఫా మసీదులో ఘనంగా ఇఫ్తార్ విందు

మక్తల్ ఫిబ్రవరి 21 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అలుకూరి రవికుమార్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని మైనార్టీ సోదరులకు మక్తల్ పట్టణంలోని షరీఫా మసీదులో ఇఫ్తార్ విందు అందించారు. సాయంత్రం ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ఉపవాస దీక్ష ముగించగా, అనంతరం రవికుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. దాదాపు 15 నుంచి 20 సంవత్సరాల నుంచి ప్రతి ఏటా రవికుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును అందిస్తున్నారని, ఈ సందర్భంగా ఆయనకు మసీదు కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మత సామరస్యానికి పెట్టింది పేరని, అన్ని మతాలను సమానంగా చూస్తామని, అన్ని మతాలకు పెద్దపీట వేస్తామని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులకు ఉద్యోగ వేళల్లో సీఎం రేవంత్ రెడ్డి వెసులుబాటు సైతం కల్పించారని గుర్తు చేశారు. అనంతరం ముస్లిం సోదరులందరికీ రంజాన్ మాసం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, వాకిటి హన్మంతు, కట్టా సురేష్ గుప్తా, కోళ్ల వెంకటేష్, చంద్రకాంత్ గౌడ్, వార్డు కౌన్సిలర్ రహీం పటేల్, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాస్, ఫయాజ్, శాలం బిన్ ఉమర్, నేతలు కట్టా వెంకటేష్, నిరంజన్ గౌడ్, మంజూర్, వల్లంపల్లి లక్ష్మణ్, 16వ వార్డు ప్రజలు, ముస్లిం సోదరులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి, ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసిన జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్

ఝరాసంగం ఫిబ్రవరి 21 (వాయిస్ టుడే) : జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన మహ్మద్ యునూస్ శనివారం హైదరాబాద్‌లో పలువురు రాష్ట్ర స్థాయి నేతలను, ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిశారు.?ముందుగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహను వారి నివాసంలో కలిసిన చైర్మన్, అనంతరం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శెట్కార్, టీమ్రీస్ (TMREIS) చైర్మన్ ఫహీం ఖురేషీ, రాష్ట్ర సెట్విన్ (SETWIN) కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా॥ సిద్దం ఉజ్వల్‌రెడ్డిలను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇటీవల జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన యునూస్‌ను నాయకులు అభినందిస్తూ, పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రంగా అరుణ్‌కుమార్, సీనియర్ నాయకులు పట్లోళ్ళ శ్రీకాంత్‌రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**